






7 లో..

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 26:** జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశంలో జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. జిల్లాలో అక్రమంగా ఇసుక రవాణాచేస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గురువారం మెదక్ కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లా స్థాయి శాండ్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్,



మిగతా 5లో...

# అధికారులారా అక్రమాలు చూడండి

- అనుమతులు లేకుండానే వెంచర్ ఏర్పాటుకు సిద్ధం
- వెంచర్ ఏర్పాటుకు అడ్డుగా ఉన్నాయని వందల ఎకరాల్లో చెట్లు తొలగింపు
- ఇంతలా జరుగుతుంటే ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం ఎందుకు
- తొలగించిన చెట్లను వాగులోకి తోసివేత
- వాగులు కాలువలు మూసి వేయడానికి సర్వం సిద్ధం
- ఇరిగేషన్ అధికారులు ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి
- ప్రధాన రహదారి పక్కనే అక్రమాలు
- ఒక ఎకరా ఐదు కోట్ల విలువైన భూమి
- అసంపూర్తిగా నాలా కన్వర్షన్
- మన్నాన్పల్లి గ్రామ శివారులో సంఘటన

కొండాపూర్ ప్రజా జ్యోతిః మండల పరిధిలోని మన్నాన్పల్లి లో ఓ వెంచర్ ఏర్పాటుకు సిద్ధమవుతోంది. మొట్టమొదట వెంచర్ ఏర్పాటు చేయాలంటే మొట్టమొదటిగా నాలా కన్వర్షన్ చేసుకొని ఫారెస్ట్ అధికారుల అనుమతులతో రోడ్లకు, ప్లాట్లకు ఇబ్బందిగా ఉన్న చెట్లను తొలగించడానికి అనుమతులు తీసుకోవాల్సి

# ప్రజా ఆరోగ్య సేవలపై కలెక్టర్ దృష్టి

**-ప్రత్యేక వైద్య శిబిరాల తనిఖీ**

6 లో..



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్: మార్చి 26: ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలలో స్పెషలిస్ట్ వైద్యులతో నిర్వహిస్తున్న వైద్య స్క్రీనింగ్ శిబిరాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు. ఆసుపత్రిలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ నమోదు ప్రక్రియ, డేటా ఎంట్రీ, రోగుల వివరాల సేకరణ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, రోగులకు ఇబ్బందులు కలగకుండా ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్లను పెంచాలని, ఇంటర్నెట్ వేగాన్ని మెరుగుపర్చాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సూచించారు.

# మర్యాద పురుషోత్తముడు శ్రీరాముడు

**-ఒకటే మాట ఒకటే బాణం ఒకటే సతీ అని చాటాడు- రాక్షసుల అహంకారాన్ని అనిచి స్వరాజ్యస్థాపన చేశాడు**

**- అన్నదమ్ముల అనుబంధానికి రాముడు తార్కాణం- తండ్రి మాటకు విలువనిచ్చి అడవులకు వెళ్ళాడు**

**-అసత్యమాడని రామ చరిత్ర నేటి తరానికి భవిష్యత్ బాట**

**ప్రజా జ్యోతి రామాయంపేట మార్చి 26:** వాల్మీకి ఒక మహా వీరుని మాట తప్పని మడిమతిప్పని శ్రీరాముని చరిత్ర ప్రపంచానికి అందించాడు రామాయణ మహాభారతాలు ఇతిహాసాలని అవి గతంలో జరిగిన చరిత్ర అని నిరూపించడానికి మన దేశంలోనే కాక ప్రపంచంలో కూడా ఎన్నో సాక్ష్యాలు ఉన్నాయి రాముడు తన వంశ వారసత్వాన్ని నిలుపుకుంటూ ఇక్ష్వాపుల వంశంలో సూర్యవంశం గా జన్మించి వశిష్టంతో విద్యనభ్యసించి ఆదిత్య హృదయం విజయవంతంగా నేర్చుకొని ఋషుల బాటలో నడిచి అందరికీ ఆదర్శంగా నిలిచాడు.. తండ్రి మాట కోసం 14 సంవత్సరాల అరణ్యవాసం చేశాడు తమ్ముడు మాట కోసం పాదుకలను అందించాడు.. అందరూ సమానమంటూ గుహనుతో ఆ లింగనం చేసి సమానమని చాటాడు.. వనవాసంలో తన భార్యతో తప్ప ఇతరులతో సహవాసం చేయనని సూర్పనకు బుద్ధి చెప్పాడు రావణుడు దేవతలను ఋషులను హింసించడమే కాకుండా సీతాదేవిని ఎత్తుకపోయినా గమ్యం తెలుసుకొని ధర్మంగా రాయబారం నడిపాడు.. వధించి ధర్మం ప్రకారం అగ్ని ప్రవేశం చేయించి రామరాజ్యాన్ని స్థాపించాడు వానరులతోకలిసి




రాక్షసులను పరిమార్చిన వీరుడు రాముడు పురుషోత్తమ రాముడు సకల గుణదముడు ధర్మం కోసం ఒకటే మాట ఒకటే బాణం ఒకటే సతి అని ప్రపంచానికి చాటిన రాముని చరిత్ర నేటి తరానికి విలువైన బాటని పెద్దలు చెబుతున్నారు.

# శ్రీ సీతారాముల ఆశీస్సులు పొందే అరుదైన అవకాశం

**-రామనామ స్మరణతో నిండే పవిత్ర మహోత్సవం-శ్రీరామ నవమి మహోత్సవానికి అందరూ ఆహ్వానితులే**

**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చి 26:** భక్తులందరికీ శుభాకాంక్షలుపవిత్రమైన శ్రీరామనవమి సందర్భంగానేడుఘనంగా వేడుకలు నిర్వహించబడనున్నాయి.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, భక్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరైశ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించి పుణ్యఫలాన్ని పొందాలని కోరారు.ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కళ్యాణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడతాయన్నారు.ఈ దివ్య వేడుకలో పాల్గొనడం ప్రతి ఒక్కరికి అదృష్టంగా భావించబడుతుంది.శ్రీరాముని ఆశీస్సులతో మీ అందరి జీవితాల్లో సుఖశాంతులు, ఐశ్వర్యం నిండాలని ఆకాంక్షిస్తూ,ఈ మహోత్సవానికి అందరూ ఆహ్వానితులే, తప్పక విచ్చేసి వేడుకలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నూతన



కమిటీ సభ్యులు కోరారు...జై శ్రీరామ్

# శ్రీ తునికి నల్ల పోచమ్మ ఆలయ హుండీ ఆదాయం 4లక్షల 42వేల

**- ఈవో రంగారావు**



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 24:** మండల పరిధిలోని తునికి శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయం హుండీ ఆదాయం రూ 4 లక్షల,42 వేల,12 రూపాయలు వచ్చినట్లు ఈఓ రంగారావు తెలిపారు. ఈ సందర్భంగా ఈవో రంగారావు మాట్లాడుతూ ఆలయం వద్ద గురువారం కుంచన్ పల్లి వెంకటేశ్వర స్వామి దేవ స్థానం కార్యనిర్వహణ అధికారి వెంకటయోగి శ్రీనివాస్, ఈవో రంగారావు ఆధ్వర్యంలో ఆలయ పూజారులు శివప్ప రాజేష్ ,విగ్నేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం 75 రోజుల కు సంబంధించి అధికారులు, పోలీసులు, శ్రీ లలిత సేవా ట్రస్ట్ సిరిసిల్ల భక్తుల సమక్షంలో హుండీ ఆదాయాన్ని లెక్కించాగా. రూ 4 లక్షల,42వేల,12 రూపాయలు ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఆదాయాన్ని దేవాదయ శాఖ బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ధనలక్ష్మి శేఖర్, ఉప సర్పంచ్ మధుసూదన్ గౌడ్, కుంచన్ పల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానము ఈవో శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,సభ్యులు, ప్రభాకర్ చారి పోలీస్ సిబ్బంది ప్రవీణ్, శోభారాణి, మాజీ సర్పంచ్‌లు గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది రాజు, అశోక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ ఆదాలత్ పై ప్రత్యేక సమావేశం

**- సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, జి.కవిత దేవి**

**జహీరాబాద్, మార్చి 26(ప్రజా జ్యోతి న్యూస్):** మార్చ్ 28న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను పునస్కరించుకొని




స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాదులతో, బ్యాంకు, చిట్ ఫండ్, ఫైనాన్స్, పోలీసు అధికారులతో సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, జి.కవిత దేవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ ఖలీల్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బ్లెస్సి, ప్రత్యేకంగా సమావేశమయ్యారు. న్యాయ మూర్తులు మాట్లాడుతూ రాజీ మార్గం ద్వారా రాజీ పడదగ్గ కేసులు వీలైనంత ఎక్కువగా పరిష్కారం అయ్యేలాచూడాలని సూచించారు .న్యాయవాదులు, బ్యాంకు, చిట్ ఫండ్ మరియు ఫైనాన్స్, పోలీసు అధికారులు లోక్ ఆదాలత్ పై కక్షిదారులకు అవగాహన కల్పించాలని, లోక్ ఆదాలత్ ద్వారా కలిగే ప్రయోజనాలను తెలియజేయాలని తెలిపారు .లోక్ ఆదాలత్ ద్వారా కేసును రాజీ చేసుకోవడం ద్వారా సమయాన్ని, డబ్బును ఆదా చేసినవారమవుతామని అన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని సూచించారు. లోక్ ఆదాలత్ పై ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న న్యాయ వాదులను గాని, పోలీసు అధికారు లకు గాని, సంబంధిత బ్యాంకు, చిట్ ఫండ్, ఫైనాన్స్ అధికారులకు గాని, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను గాని సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, ఏజిపి దత్తాత్రేయ రెడ్డి పబ్లిక్ ప్రాసెక్యూటర్ అరవింద్ కిరణ్ కుమార్, న్యాయవాదులు, చిట్ ఫండ్, ఫైనాన్స్, పోలీసు అధికారులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది మరియు పారా లీగల్ వాలంటీర్ పాల్గొన్నారు

# ఒక తప్పటడుగు - జీవితాన్ని నాశనం చేస్తుంది

**-యువతను రక్షించాలంటే డ్రగ్స్‌కు 'నో' చెప్పాలి**

**-డ్రగ్స్ ప్రమాదాలపై పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం**




**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చ్ 26:** వెల్దుర్తి పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు మాదకద్రవ్యాల వ్యతిరేకంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు ఇ. రేణుకా దేవి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం మన శరీరం, మెదడుపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని,వైద్య ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించాల్సిన పదార్థాలనుదుర్వినియోగంచేస్తేప్రమాదకరమనివివరించారు.మెదడుప నితీరుతగ్గిపోవడంజ్ఞాపకశక్తిదెబ్బతినడండిప్రెషన్,ఆందోళనసమస్యలుగ ుండె,ఊపిరితిత్తులపైతీవ్రప్రభావంపడుతుందన్నారు.ప్రధానోపాధ్యాయు లు సాంబయ్య మాట్లాడుతూ,విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,మంచి విద్యార్థులుగా ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వ్యతిరేకంగా డ్రాయింగ్ పోటీలు నిర్వహించి,ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయసుధ, శైలజ, నవనీత, సునీత, అర్చన, రాధిక ప్రియదర్శిని, ప్రశాంతి దేవి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు

**-ట్రాక్టర్ యజమానులకు కఠిన హెచ్చరిక**



**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 26:**
తూప్రాన్ తహసీల్దార్ ఆదేశాల మేరకు కిష్టాపూర్ గ్రామంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులు కఠిన చర్యలు చేపట్టారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో ట్రాక్టర్ యజమానులను సమావేశానికి పిలిపించి,వాల్టా యాక్ట్,పీడీ యాక్ట్ పై ప్రత్యేక అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు స్పష్టంగా హెచ్చరించారు.అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని,క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని,కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.గ్రామ పెద్దల సమక్షంలో ఈ హెచ్చరికలను గ్రామస్తులకు తెలియజేసి, అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# పేట నియోజకవర్గం కోసం స్టీరింగ్ కమిటీ

**నియోజకవర్గ సాధన కోసం అన్ని పార్టీల ఆరాటం**

**- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ తాసిల్దార్ కు మెమొరండాము**

**-స్థానిక ఎమ్మెల్యే ఎంపీలతో నియోజకవర్గం కోసం మెమోరండల్ ఇస్తాం -ఆయా పార్టీల నాయకులు ఆయా అధికార శాసన మరియు పార్లమెంట్ సభ్యులను అభ్యర్థించాలి**

**-మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్**

**రామాయంపేట ప్రజా జ్యోతి మార్చి 26:** రామాయంపేట పూర్వ వైభవం కోసం మళ్లీ నియోజకవర్గం కావాలని అన్ని పార్టీల నాయకులు ప్రజా స్వామ్య వాదులు జర్నలిస్టులు యుభజన సంఘాలు మేధావులు తో కలిసి మే దో మరణం నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా రామాయంపేట ప్రగతి రిసార్ట్ లో అన్ని పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు జర్నలిస్టులు యువజన సంఘాల ఆధ్వర్యంలో నియోజకవర్గంలో నిర్మాణం కోసం డిలిమిటేషన్లో పార్లమెంట్లో ప్రవేశపెట్టనున్న బిల్లులో రామాయంపేట కూడా నియోజకవర్గ కావడానికి ఇప్పటినుంచి పోరాటం చేయాలని అనేకమంది సూచించారు ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావు ను మరియు ఎంపీ రఘునందన్ రావు ను కూడా ఆయా పార్టీల నాయకుల ఆధ్వర్యంలో కలిసి ముందుకు తీసుకువెళ్లాలని వారు సూచించారు ఒక రామం...పేటని కాక చుట్టుమట్టు ఉన్న మండలాల ఆయా నాయకుల మరి ప్రజా సంఘాల ద్వారా ముందుకు వెళ్లాలని సూచించారు ఈ సందర్భంగా అఖిలపక్షాల నాయకులు మరియు జర్నలిస్టులు ప్రజాసంఘాల నాయకులతో ఒక స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలియజేశారు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పార్టీ కౌన్సిలర్లు మాజీ చైర్మన్ జితేందర్ గౌడ్ మరియు చౌదరి సుప్రభాత్ రావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు రామాయంపేట ను నియోజకవర్గం చేయాలని డిమాండ్ చేస్తూ తహశీల్ కార్యాలయం వరకు వెళ్లి మెమొరండం అందజేశారు ఈ సందర్భంగా జితేందర్ గౌడ్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితిలో కూడా నియోజకవర్గం సాధించాలని దాని గురించి అఖిలపక్ష నాయకులతో ప్రజాసంఘాలతో అధికార ఎమ్మెల్యే మరియు బిజెపి ఎంపీ ద్వారా ఆయా నాయకులు నియోజకవర్గ సాధించడానికి ముందు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐదో వార్డ్ కౌన్సిలర్చౌదరి చరిత పదో వార్డ్ కౌన్సిలర్ మధ్యల మాధవి రమేష్ ఎస్.కె హైమద్ ఫస్ట్ముద్దీన్ శ్రీకాంత్ సాగర్ అల్లరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఫ్రూట్ జ్యూస్ సోడా కంటే డేంజర్ వేసవిలో ఇవి తాగితే చావే కారణం ఏది ఎందుకు





**కల్వ ర్. 26.మార్చి. టప్రజా జ్యోతిః**
రాష్ట్రంలో ఎండలు మండిపోతున్న వాటి నుంచి ఉపశమనం కలిగించడానికి రోడ్డు ఇరువైపులా ఏ గల్లీలో చూసిన రకరకాల జ్యూసులు పండ్ల రసాలు దర్శనమిస్తుంటాయి వాటి యొక్క లాభనష్టాలు బేరిజు లేకుండా తమ ఆరోగ్యం ప్రశాంత వహిస్తూ రకరకాల పండ్ల రకాల రసం ఆరగిస్తున్నారు జనం. వలన వచ్చే నష్టాలపై ప్రజలకు పూర్తి అవగాహన కలగాలి..ధారణంగా మనకు ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే.. "ఏం తిన్నావు" అని అడుగుతుంటారు. కానీ మనం ఏం తాగుతున్నామనేది కూడా అంతే ముఖ్యమని హెచ్చరిస్తున్నారు ప్రముఖ ఆయుర్దాయ నిపుణుడు (లాంగేవిటీ ఎక్స్పర్ట్ ) డాక్టర్ వాసిలీ ఎలియోపౌలోస్.మనం రోజూ ఎంతో ఇష్టంగా తాగే కొన్ని పానీయాలు మన గుండెకు నిశ్శబ్దంగా హాని చేస్తున్నాయని, అవి రక్తంలో చక్కెరను పెంచడమే కాకుండా గుండెపోటుకు దారితీసే ప్రమాదం ఉందని ఆయన సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. మరీ ముఖ్యంగా వేసవిలో చల్లగా ఉండేందుకు మనం తీసుకునే ఈ డ్రింక్స్ మన పాలిట యమ పాశాలుగా అభివర్ణించారు. ఇంతకీ ఆ డ్రింక్ ఏంటి. అవి తాగితే మనం ఎందుకు ప్రమాదంలో పడతామో చుద్దాం. **1. ఫ్రూట్ జ్యూస్: ఫైబర్ లేని చక్కెర నీళ్లు:** మనం పండ్ల రసాలను చాలా ఆరోగ్యకరమైనవి అనుకుంటాం. కానీ పండును నేరుగా తినకుండా రసంగా తాగినప్పుడు అందులోని పీచు పదార్థం (ఫైబర్) పోతుంది. డాక్టర్ వాస్ ప్రకారం, ఇది కేవలం 'లిక్విడ్ షుగర్'. ఇది సోడా కంటే వేగంగా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. దీనివల్ల ప్యాంక్రియాస్‌పై ఒత్తిడి పెరిగి ఇన్సులిన్ ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది, ఇది గుండెకు అస్సలు మంచిది కాదు. **2. తీపి కాఫీలు: ఉదయాన్నే తాగే డెజర్ట్:** కాఫీ తాగడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్న మాట వాస్తవమే. కానీ అందులో రకరకాల ఫ్లేవర్లు, చక్కెర కలిపితే అది కాఫీ కాదు, ఒక 'డెజర్ట్' (తీపి పదార్థం) లా మారిపోతుంది. ఒక పెద్ద కప్పు ఫ్లేవర్డ్ కాఫీలో దాదాపు 50 గ్రాముల చక్కెర ఉంటుంది. రోజూ ఉదయాన్నే ఇంత చక్కెరను శరీరానికి ఇవ్వడం అంటే గుండె జబ్బులనుఆహ్వానించడమే.పాము పేగుల్లో అద్భుతం.. కొండచిలువ నుంచి వెయిట్ లాస్ సీక్రెట్: **3. స్పోర్ట్స్ డ్రింక్స్: అథ్లెట్లకు తప్ప అందరికీ రిస్కే:** చాలామంది టీవీ యాడ్స్ చూసి స్పోర్ట్స్ డ్రింక్స్ తాగేస్తుంటారు. మీరు రోజుకు రెండు మూడు గంటలు కఠినమైన వ్యాయామం చేసే అథ్లెట్ అయితే తప్ప, మీకు ఈ డ్రింక్స్ అవసరం లేదు. వీటిలో ఉండే కార్బోహైడ్రేట్లు, కృత్రిమ రంగులు మెటబాలిక్ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. వీటికి బదులు ఎలక్ట్రోలైట్స్ ఉన్న సాధారణ నీరు తాగడం ఉత్తమం. **4. ఆల్కహాల్: తక్కువ తాగినా తప్పదు:** మద్యం ఏ మోతాదులో తీసుకున్నా అది శరీరంలో మంటను (ఇన్ఫ్లమ్మేషన్ ) ప్రేరేపిస్తుంది. రక్తపోటు పెరగడానికి, నిద్ర సరిగ్గా పట్టకపోవడానికి ఇది ప్రధాన కారణం. గుండె ఆరోగ్యం బాగుండాలంటే నెలకు కేవలం రెండు డ్రింక్స్‌కే పరిమితం అవ్వాలని డాక్టర్ వాసిలీ సూచిస్తున్నారు. **సమ్మర్ స్టార్ట్: 45 డిగ్రీలు దాటనున్న ఉష్ణోగ్రతలు: ×వీణ5. డైట్ సోడా: పేరుకే డైట్.. పనులు మాత్రం డేంజర్:** చక్కెర లేదని డైట్ సోడాలు తాగే వారికి ఇదొక హెచ్చరిక. వీటిలోని కృత్రిమ స్వీటెనర్లు మన కడుపులోని మంచి బ్యాక్టీరియాను దెబ్బతీస్తాయి. ఇది ఇన్సులిన్ ప్రతిస్పందనను మార్చివేసి, దీర్ఘకాలంలో గుండె సంబంధిత సమస్యలకు దారితీస్తుంది.మనం తాగే ఈ పానీయాల ప్రభావం ఒక్క రోజులో కనిపించకపోవచ్చు. కానీ కొన్ని ఏళ్ల పాటు ఇవి శరీరంలో పేరుకుపోయి గుండెను బలహీనపరుస్తాయి. అందుకే రుచికరమైన పానీయాల కంటే.. స్వచ్ఛమైన నీటికే ప్రాధాన్యత ఇవ్వడం మీ గుండెకు మీరు ఇచ్చే గొప్ప వరం. కావున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వివరించి ఇలాంటి నాసిరకం జాగ్రత్తగా ఉండాలని డాక్టర్లు సలహాలు ఇస్తున్నారు.



# పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్





**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిః**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమగ్ర వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ సందర్శించారు.. ఈ సందర్భంగా ఆయన వైద్య సేవల నిర్వహణను పరిశీలించి ప్రజలకు అందుతున్న చికిత్సలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.. శిబిరంలో గైనకాలజిస్ట్, పీడియాట్రిషన్, ఆప్తమాలజిస్ట్ సేవలు అందిస్తూ మహిళలు చిన్నపిల్లలు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.. ఆశా వర్కర్ల ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వైద్యుల వద్దకు తీసుకురావాలని సూచించారు.. పోషకాహారం లోపం ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి ఆరోగ్యక పరిస్థితిని పెరుగుపరచాలని పేర్కొన్నారు ..క్యాన్సర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి అవసరమైన రోగులను ఉన్నత వైద్య సేవల కోసం ఎంజీఎం ఆసుపత్రికి రిఫర్ చేయాలని ఆదేశించారు..ఈ సందర్భంగా పెద్ద శంకరంపేట పీహెచ్సీని ఎమ్మెల్యే సంజీవరెడ్డి చొరవతో సిఎస్సి గా అప్గ్రేడ్ చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని దీనికి తెలంగాణ వైద్య పరిషత్ సహకరిస్తుందని తెలిపారు .. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగం రేణుక, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నవ్య, డాక్టర్ షర్ఫుద్దీన్, హెచ్ఈఓ యాదయ్య, సూపర్వైజర్ రమణంబాయి, హెల్త్ అసిస్టెంట్ సాయిలు, డాక్టర్లు సునీల్, కవిత, వసంత ఇతర స్పెషలిస్టు వైద్యులు పాల్గొన్నారు.

# గూడూరు శ్రీగురుపీఠంలో కాకడ హారతి వైభవం భక్తులతో కళకళలాడిన ఆధ్యాత్మిక వేడుక





**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 26:**
శివ్వంపేట మండలంలోని గూడూరు గ్రామంలో ఉన్న శ్రీగురుపీఠం మరో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోంది. గురువారం ట్రస్ట్ చైర్మన్,హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్,రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో శ్రీదత్తాత్రేయ మహాస్వామికి విశేష పూజలు,శ్రీ షిరిడి సాయినాథునికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఉదయం సాయిబాబా అభిషేకం,విష్ణు సహస్రనామ పారాయణం అనంతరం సాయినాథునికి అభిషేకం,అష్టోత్తర అర్చనలు గురుపీఠం ప్రధాన అర్చకులు శక్తి తివారి,ఆశిష్ తివారి ఆధ్వర్యంలో కన్నులపండువగా జరిగాయి. షోడోపచార పూజ ప్రారంభంలో ట్రస్ట్ సభ్యులు,సహదాతల పేర్లతో గోత్రనామాలతో సంకల్ప పూజ నిర్వహించారు.శ్రీదత్తాత్రేయ మహాస్వామి పంచాయతన గురుపరంపర దత్తావతారుల దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, మంగళహారతి సమర్పించారు.మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ షిరిడి సాయిబాబా మధ్యాహ్న హారతి,సాయంత్రం 6 గంటలకు దూప్ హారతి,రాత్రి 8:30 గంటలకు షేజ్ హారతి నిర్వహిస్తామని ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ తెలిపారు.ప్రతినిత్యం భక్తులు భజన కీర్తనలు ఆలపిస్తూ ఆధ్యాత్మిక సూక్తులను ప్రజలకు తెలియజేస్తున్నారని తెలిపారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగోని సూర్యకుమార్ గౌడ్,ట్రస్ట్ సభ్యులు గూడూరు మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్,రాజ్యం బిక్షపతి,కొంతాన్‌పల్లి సత్యనారాయణ గౌడ్,విశ్వశ్రీ లా ఛాంబర్స్ సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక పొందాలని చూస్తే కఠిన చర్యలు తప్పవు

**-ఇసుక కావలసినవారు యాప్ ద్వారా తీసుకోవాలి -తహసిల్దార్ శ్రీనివాస చారి**






**కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 26 :**
ఇసుకను దొంగతనముగా ట్రాక్టర్ల ద్వారా కానీ టిప్పర్ల ద్వారా అనుమతి లేకుండా తీసుకోవడము నేరమని ఎవరికైనా ఇసుక అవసరం ఉంటే నేరుగా తనను సంప్రదించాలని మండల తహసిల్దార్ శ్రీనివాస్ చారి తెలిపారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు గురువారం సాయంత్రము మండలములోని ఇసుక రీచ్లు కొంగోడు, తుక్కాపూర్ ప్రాంతాలను తహసిల్దార్ శ్రీనివాస చారి పరిశీలించారు. తహసీల్దార్ లేదా సంబంధిత పంచాయతీ సెక్రటరీని కలిసి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇసుక యాప్ ద్వారా తీకోవడానికి అవకాశముందన్నారు ఎవరైన ఇసుక అవసరం గల వారు సంబంధిత అధికారులు ద్వారా మాత్రమే ఇసుక పొందాలన్నారు. అధికారులతో సంప్రదించ కుండా అక్రమంగా ఇసుక పొందాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ శ్రీనివాస చారి హెచ్చరించారు . అక్రమ ఇసుక రవాణపై ప్రజలు సమాచారం ఇవ్వాలని కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహినొద్దిన్ ప్రజలను కోరారు.

# వాలిడేషన్ చట్టం 2025 రద్దు కోరకు పెన్షనర్స్ ప్రధాన మంత్రికి వినతి

**జహీరాబాద్, మార్చి 26(ప్రజా జ్యోతి న్యూస్):**
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వాలిడేషన్ చట్టం 2025 (ఋత్రీఅఫ్అశీఅ ఋత్రీఅఫ్అశీఅ ాాష్ 2025) ను వ్యతిరేకిస్తూ టీఎస్ జీఆర్ ఇ ఎ అధ్యక్షులు జి జనార్ధన్, ప్రధాన కార్యదర్శి పటేల్ రాజేందర్ రావు, కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతు ఈ క్రమంలో ప్రధాన మంత్రి కి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) జహీరాబాద్ డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర (పరిపాలనాధికారి) శశిధర్ కి వినతి పత్రము అందజేయ నైనది. అధ్యక్షులు గద్దం జనార్ధన్ మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా పెన్షనర్ల మధ్య 'పాత', 'కొత్త' అనే వ్యత్యాసా లను చూపే అధికారం ప్రభుత్వానికి లభిస్తుందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. భవిష్యత్తులో వచ్చే పే కమిషన్ల ప్రయోజనాలను నిలిపివేసే అవకాశం ఉందని, ఇది సుమారు 65 లక్షల మంది పెన్షనర్ల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు మార్చి 25, 2026న దేశవ్యాప్తంగా "బ్లాక్ డే"గా పాటిస్తూ నిరసనలు నిర్వహించాలని నిర్ణయం చినందున బ్లాక్ డే పాటించడం జరిగిందని అన్నారు.



పెన్షనర్ల సంఘాలు చట్టంలోని సవరణలను వెంటనే రద్దు చేయాలని, పెన్షన్ హక్కులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ బసవరాజు ఇబ్రహీంపూర్, కోశాధికారి బి చంద్రశేఖర్, కే ప్రభాకర్, కే రాజశేఖర్ అనంతయ్య, ధర్మయ్య, రాచయ్య,మహమ్మద్ గౌరీ, యండి అజీమ్, రాందాస్, నరసింహారెడ్డి ఎస్ నర్సింలు, యండి యాకుబ్, బాగా రెడ్డి, అధిక సంఖ్యలో ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.


# కొల్చారం తై బజారు వేలం 55 వేలు

**-దక్కించుకున్న ఎర్రోళ్ల శ్రీనివాస్**



**కొల్చారం (ప్రజాజ్యోతి ), మార్చి 26 :**
పంచాయతీ పాలకవర్గం కొల్చారం గ్రామంలో సర్పంచ్ దేవన్న గారి శేఖర్, సెక్రటరీ అంజయ్య సమక్షంలో గురువారం తై బజార్ వేలాన్ని నిర్వహించారు. వేలంపాటలో 55 వేల రూపాయలకు గ్రామానికి చెందిన ఎర్రోళ్ల శ్రీనివాస్ దక్కించుకున్నారు. వేలంపాటలో ఏడుగురు పాల్గొన్నారు. 2026 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2027 మార్చి31 తేదీ వరకు తై బజార్ వసూలు చేసుకోవచ్చున్నారు .ఈ కార్యక్రమంలో కారోబార్ వడ్ల ప్రభాకర్ ,ఉపసర్పంచ్ కోరంపల్లి రాణి గోపి కృష్ణ, వనమాల రాణి శ్రీధర్, చింతల లక్ష్మీ కృష్ణ ,గడ్డం హేమలత యాదగిరి, నేరెళ్ల సత్యనారాయణ, షేకులు, డాక్టర్ బాలరాజు ,యాదగిరి, ప్రవీణ్ భాగేష్ ,దేవన్న గారి ప్రశాంత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి గ్రామస్తుల ఐక్యత



**రాయికోడ్ మార్చి 26 (ప్రజా జ్యోతి):**
రాయికోడ్ శివారులో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు ఐక్యంగా ముందుకు వచ్చారు. ఆలయ నిర్మాణం కోసం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి స్వచ్ఛందంగా చందాలు సేకరిస్తున్నారు.ప్రతి ఇంటి వారు తమకు తోచినంత విరాళం అందిస్తూ భక్తి భావాన్ని చాటుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు సమానంగా పాల్గొంటున్నారు.మండల ప్రజలు కూడా తమ వంతు సహాయం అందించాలని గౌడ సంఘ నాయకులు విజ్ఞప్తి చేశారు. అందరి సహకారంతో ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమ నిల్వ, కృత్రిమ కొరతపై కఠిన చర్యలు

**-ఖేడ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి**



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మార్చి 26:**నారాయణఖేడ్ సర్కిల్ పరిధిలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత లేదని ఖేడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. కొరత ఉందనే అపోహలను నమ్మి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు యుద్ధ పరిస్థితులు, చమురు రవాణా అంతరాయం వంటి కారణాలు చూపిస్తూ ఇంధనాన్ని పెద్ద మొత్తంలో అక్రమంగా నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఎవరైనా పెట్రోల్ లేదా డీజిల్‌ను డబ్బాలలో నిల్వ చేసి అధిక ధరలకు విక్రయించేందుకు ప్రయత్నిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు పుకార్లను నమ్మకుండా, అవసరానికి మించిన ఇంధనాన్ని కొనుగోలు చేయకుండా సహకరించాలని సూచించారు. సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని, ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు.అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌పై ప్రత్యేక నిఘా పెట్టామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ రవి గౌడ్

కల్హేర్ 26.మార్చి.శ్రీ ప్రజా జ్యోతి : సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ మండలం లోని ప్రజలు పెట్రోల్, డీజిల్ కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో, ఇతర రూపాల్లో తప్పుడు ప్రచారాలు, వదంతులు సృష్టిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రవి గౌడ్ హెచ్చరించారు. వినియోగదారులు తెచ్చే బాటిళ్లు, ఇతర డబ్బాల్లో కాకుండా నేరుగా వాహనాల్లోనే పెట్రోల్, డీజిల్ పోయాలని బంక్ నిర్వాహకులకు సూచించారు. ఎవరైనా గ్యాస్ సిలిండర్లను, ఇంధనాన్ని అక్రమంగా ఎక్కువ మొత్తంలో నిల్వ చేసినట్లయితే సమాచారం ఇవ్వాలన్నారు. కావున జాగ్రత్త!



## రాముడు ధర్మపాలకుడు

- సిద్ధేశ్వరానందగిరి మహారాజ్
- నాందేడ్ జిల్లాలో సప్తాహ "శ్రీరామకథ"
- వేల సంఖ్యలో తరలివచ్చిన భక్తులు



**జహీరాబాద్, మార్చి 26(ప్రజా జ్యోతి న్యూస్):** రాముడు ధర్మానికి ప్రతిరూపమని, ప్రజా హితమే పరమ లక్ష్యంగా జీవించిన ధర్మపాలకుడని మహామండలేశ్వర్, బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ అన్నారు. నాందేడ్ జిల్లా హద్గావ్ తాలూకా పింపళ్గావ్ లోని శ్రీ శివ సద్గురు శివలింగ స్వామి దత్త సంస్థాన్ మఠంలో నిర్వహించిన సప్తాహ శ్రీరామకథ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులకు ప్రవచనా మృతాన్ని అందించారు. రాముడి జీవితం ధర్మం, సత్యం, సేవ, త్యాగాలకు ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రామనామ స్మరణతో పాటు ధర్మమార్గాన్ని అనుసరించి సమాజానికి మేలు చేయాలని సూచించారు. లోకకళ్యాణార్థం నిర్వహించిన 108 యజ్ఞగుండాలతో శ్రీ దత్తయాగం ద్వారా శాంతి, సమృద్ధి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. యజ్ఞ కార్యక్రమంలో దత్తగిరి మహారాజ్ ఆశ్రమ వైదిక పాఠశాల విద్యార్థులు పురోహితులుగా వ్యవహరించి మంత్రోచ్చా రణలతో వాతావరణాన్ని ఆధ్యాత్మికమయం చేశారు. అలాగే శ్రీ రాధాకృష్ణ మహారాజ్ నిర్వహించిన సప్తాహ శ్రీరామకథ భక్తులను రామభక్తిలో ముంచెత్తింది. కార్యక్రమంలో అన్నదానం,తీర్థప్రసాద పంపిణీ నిర్వహించగా, వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.


## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన సూపర్వైజర్ మానెమ్మ



కొండాపూర్ ప్రజా జ్యోతి : మండల పరిధిలోని హరిదాస్పూర్ అంగన్వాడి కేంద్రాన్ని సూపర్వైజర్ మానెమ్మ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పేరెంట్స్‌తో సమావేశం నిర్వహించి, గర్భిణీ స్త్రీలకు హాస్పిటల్ డెలివరీ ప్రాముఖ్యత, ముర్రుపాలు మరియు ఐరన్ టాబ్లెట్స్ వినియోగంపై అవగాహన కల్పించారు. అలాగే యశ్వ అనే చిన్నారికి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఆమె చేతుల మీదుగా నిర్వహించారు. ప్రీ-స్కూల్ పిల్లల కార్యకలాపాలు, రిజిస్టర్లు, అసెస్మెంట్ కార్డులు, అబ్జర్వేషన్ బుక్స్‌ను పరిశీలించిన మానెమ్మ, కేంద్రంను అంగన్వాడి టీచర్ యేసుమణి పనితీరును ప్రశంసించారు.

# అధికారులారా అక్రమాలు చూడండి

- అనుమతులు లేకుండానే వెంచర్ ఏర్పాటుకు సిద్ధం
- వెంచర్ ఏర్పాటుకు అడ్డుగా ఉన్నాయని వందల ఎకరాల్లో చెట్లు తొలగింపు
- ఇంతలా జరుగుతుంటే ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం ఎందుకు-తొలగించిన చెట్లను వాగులోకి తోసివేత
- వాగులు కాలువలు మూసి వేయడానికి సర్వం సిద్ధం
- ఇరిగేషన్ అధికారులు ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి
- ప్రధాన రహదారి పక్కనే అక్రమాలు-ఒక ఎకరా ఐదు కోట్ల విలువైన భూమి
- అసంపూర్తిగా నాలా కన్వర్షన్ - మన్సాన్పల్లి గ్రామ శివారులో సంఘటన






**కొండాపూర్ ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని మన్సాన్పల్లి లో ఓ వెంచర్ ఏర్పాటుకు సిద్ధమవుతోంది. మొట్టమొదట వెంచర్ ఏర్పాటు చేయాలంటే మొట్టమొదటిగా నాలా కన్వర్షన్ చేసుకొని ఫారెస్ట్ అధికారుల అనుమతులతో రోడ్లకు, ప్లాట్లకు ఇబ్బందిగా ఉన్న చెట్లను తొలగించడానికి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కేవలం నాలా కన్వర్షన్ అసంపూర్తిగా అగ్రికల్చర్ భూముల్లో కూడా జెసిబి, ట్రాక్టర్లతో భూమి లెవెలింగ్ చేశారు. ప్రభుత్వ ఆదేశాలు పక్కనపెట్టి వారంతట వారు వందల ఎకరాల్లో వేప,తుమ్మ చెట్లను పీకి నరికి వేశారు. **ఫారెస్ట్ అధికారుల వివరణ:** మేము చెట్లు తొలగించడానికి ఇలాంటి అనుమతులు ఇవ్వలేము. అనుమతులు లేకుండా చెట్లు తొలగించిన వారిపై తగు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. **జెసిబి లతో చెట్లను పీకి వాగుల్లోకి నెట్టేశారు:** మరో నెల అయితే వచ్చేది వర్షాకాలం వెంచర్లు ఏర్పాటయితున్న భూమిలో సుమారు రెండు పెద్ద వాగులు నాలుగు చిన్నవాగులు ఉంటాయి. చిన్న వాటిని పూర్తిగా మూసేశారు. పెద్దవాగులను పూడ్చడానికి సిద్ధంగా ఉన్నారు. **వాగు ఓవైపు ఉంటే మరోవైపు నక్క తింపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు:** ఇంతలా అక్రమాలు జరుగుతుంటే ఇరిగేషన్ అధికారులు తమకు ఎలాంటి సంబంధం లేనట్లుగా ఉన్నారు. వివరణ కోసం కాల్ చేయగా మాకేం తెలియదు మేము ఆ సర్వే నెంబర్లలోకి వెళ్లలేము అని సమాధానం ఇచ్చారు. వాగులు,కాలువలు, కుంటలు కబ్జా చేస్తే తప్పకుండా వారిపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. **సర్వేనెంబర్లు 36,37,42,43,44,47,48,49,50,51,52,53,54,80,81,82,83,84,85:** మండల పరిధిలోని మన్సాన్పల్లి గ్రామ ఈ సర్వే నెంబర్లు శుభ గృహ ప్రాజెక్టు లిమిటెడ్ ఆర్ ఈ పి. జె శ్రీనివాస్, విస్పెల్ పార్క్ ల్యాండ్ డెవలపర్స్ బి.వి నరసింహారావు తో పాటు మిగతా వ్యక్తులపై, కంపెనీలపై భూమి రిజిస్టర్ చేసి ఉంది. ఇకనైనా సంబంధిత అధికారులు ఇకనైనా నిర్లక్ష్యం వీడి వాగులు, కుంటలు, కాలువలను కాపాడవలసిన బాధ్యత ఇరిగేషన్ అధికారులకు ఉంటుంది. అనుమతులు లేకుండా అనేక చెట్లు తొలగించిన వారిపై తగు చర్యలు తీసుకుంటారో లేదో చూడాల్సి ఉంది. **కొండాపూర్ ప్రజా జ్యోతి రిపోర్టర్ శేఖర్**









## రావి ఆకులపై రామయ్య చిత్రాలు - వినూత్నంగా శ్రీరామ నవమి శుభాకాంక్షలు

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మార్చి 26:** శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని స్థానిక లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్ వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపారు. అశ్వత్థం (రావి) ఆకులపై శ్రీరాముడి వివిధ రూపాలను ఆవిష్కరించి అందరినీ ఆకట్టుకుంటున్నారు. ఆయన రూపొందించిన చిత్రాల్లో శ్రీరాముడు-సీత, అయోధ్య రామ మందిరం, విల్లు ఎక్కుపెట్టిన శ్రీరాముడు, బాలరాముడు, పట్టాభిషేకం రాముడు వంటి రూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి ఆకుపై సున్నితంగా చెక్కిన ఈ కళా రూపాలు భక్తి




భావాన్ని ప్రతిబింబిస్తూ చూసేవారిని మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ఈ సందర్భంగా గుండు శివకుమార్ మాట్లాడుతూ.. ప్రకృతి మధ్య కళను మిళితం చేస్తూ పండుగ శుభాకాంక్షలు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ లీఫ్ ఆర్ట్ రూపొందించినట్లు తెలిపారు. ఆయన వినూత్న ప్రయత్నానికి స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# గ్రామ సంఘాలను బలోపేతం చేయాలి : ఏపిఎంవంశీ కృష్ణ

**కల్హే ర్. 26.మార్చి. ఉప్రజా జ్యోతిః** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో మండల సమైక్య సమావేశంలో ఏటీఎం వంశీకృష్ణ సంబంధిత అధికారులు ఉన్నతాధికారులతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామ సమాఖ్య మరియు స్త్రీ శక్తి సంఘాల ద్వారా తమ తమ గ్రామాలను మరియు అవసరమున్న కిషోర్ బాలికల అభివృద్ధి క్రమ పరిసరాల అభివృద్ధి తమ ఇంటిని ఎలా అభివృద్ధి చేసుకోవాలని సూచనలు సలహాలు స్త్రీని వినియోగం వాటి యొక్క అవశ్యకత వంటి అంశాలపై అవగాహన కలిగించడం జరిగింది.వృద్ధులు, దివ్యాంగులు, కిశోర బాలికలకు సంబంధించి కొత్తగా సంఘాలు ఏర్పాటు చేయాలని ఐకేపీ ఏపీఎం వంశీకృష్ణ తెలిపారు. గురువారం కల్హేర్ ఐకేపీ మండల సమైక్య సమావేశం జరిగింది. గ్రామ సంఘాలను బలోపేతం



చేసేందుకు బ్యాంకు, స్త్రీ నిధి రుణాలు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల సమైక్య లీడర్లు లక్ష్మి, రేణుక పాల్గొన్నారు. సంఘం సభ్యులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి వరకు మెట్రో రైలు విస్తరణకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :** రాష్ట్ర అసెంబ్లీలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ కీలక అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు మెట్రో రైలును పొడిగిస్తామని ముఖ్యమంత్రి గతంలో చేసిన ప్రకటనను గుర్తుచేస్తూ, పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రం వరకు మెట్రో సేవలను విస్తరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంగా ఉండటంతో నారాయణఖేడ్, జహీరాబాద్, అందోల్ ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున ఇక్కడ నివసిస్తూ హైదరాబాద్‌కు రోజువారీ రాకపోకలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో మెట్రో రైలు విస్తరణ చేపడితే ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. అదేవిధంగా మదీనాగూడ నుంచి సంగారెడ్డి చౌరస్తా వరకు జరుగుతున్న రహదారి పనులు నత్తనడకన సాగుతున్నాయని అసెంబ్లీలో ప్రస్తావించారు. 2026 నాటికి పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్ట్ ఆలస్యమవుతుండటంతో ప్రయాణికులు ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పనులను పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్:** శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... శ్రీ రాముడు ధర్మానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడని, ఆయన ఆచరణలో చూపిన సత్యం, న్యాయం, కర్తవ్య నిష్ఠ ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని సూచించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత నెలకొనాలని ఆకాంక్షించారు. శ్రీ రామనవమి పర్వదినం ప్రతి ఇంట ఆనందం, శాంతి, ఐశ్వర్యం నింపాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని కోరారు.

# ప్రజా ఆరోగ్య సేవలపై కలెక్టర్ దృష్టి

## -ప్రత్యేక వైద్య శిబిరాల తనిఖీ



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్: మార్చి 26:** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలలో స్పెషలిస్ట్ వైద్యులతో నిర్వహిస్తున్న వైద్య స్క్రీనింగ్ శిబిరాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు. ఆసుపత్రిలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ నమోదు ప్రక్రియ, డేటా ఎంట్రీ, రోగుల వివరాల సేకరణ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, రోగులకు ఇబ్బందులు కలగకుండా ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్లను పెంచాలని, ఇంటర్నెట్ వేగాన్ని మెరుగుపర్చాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సూచించారు. అనంతరం ఓపీ విభాగాలు, సర్జికల్, స్త్రీ, పురుషుల మెడికల్ ఓపీలు, ఫార్మసీ డిస్పెన్సింగ్ యూనిట్, ఫార్మసీ స్టోర్స్, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, క్రిటికల్ కేర్ విభాగం తదితరాలను పరిశీలించి రికార్డుల నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. తదుపరి స్థానిక రైతు బజార్ సమీపంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, వందరోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఆర్‌బీఎస్‌కే నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు రక్తహీనత, కంటి, చెవి, దంత సమస్యలు, పోషకాహార లోపాలను గుర్తించి అవసరమైన చికిత్సకు రిఫర్ చేస్తున్నట్లు వైద్యులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం మార్క్స్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి, స్పెషలిస్ట్ వైద్యులతో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాన్ని పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలు, హెల్త్ రికార్డుల నిర్వహణ, మెడికల్ ఆఫీసర్ గది, ఔషధ నిల్వ గది, ప్రయోగశాల తదితర విభాగాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, డీసీహెచ్‌ఎస్ కవిత, డాక్టర్ శశాంక్ తదితర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం - నలుగురిపై కేసు నమోదు



**రాయికోడ్ మార్చి 26 (ప్రజా జ్యోతి):** పీపాడ్ పల్లి గ్రామంలో హత్యాయత్నం ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన మామిడిగి సుధాకర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.**కేసు వివరాలు:**పిర్యాది మామిడిగి సుధాకర్ (26), డ్రైవర్, ఇటీవల మేడ్చల్, హైదరాబాద్ ప్రాంతంలో డీసీఎం డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతడిని పనిలో పెట్టిన చాకలి రమేష్‌తో పని విషయంలో వివాదం తలెత్తింది. పని మానేస్తానని చెప్పడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది.దీంతో కోపంగా ఉన్న రమేష్, తేది 25న సాయంత్రం సుమారు 7:15 గంటల సమయంలో ఫోన్ చేసి దూషణలకు దిగాడు. అనంతరం హస్నాబాద్ అంజి, చాకలి అంజి, బూతుపల్లి యాదులు మరియు చాకలి రమేష్ కలిసి రెండు బైకులపై సుధాకర్ ఇంటికి చేరుకుని కులదూషణలు చేస్తూ బయటకు రావాలని బెదిరించారు.సుధాకర్ బయటకు రావడంతో రమేష్ అతనిపై దాడి చేయగా, అడ్డుకునేందుకు వచ్చిన సుధాకర్ అన్న మామిడిగి శ్రీనివాస్‌పై హస్నాబాద్ అంజి బ్లేడ్‌తో గొంతు వద్ద కోసి తీవ్రంగా గాయపరిచాడు. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన శ్రీనివాస్‌ను జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. జహీరాబాద్ డీఎస్పీ ఘటన స్థలాన్ని పరిశీలించి, లా అండ్ ఆర్డర్ పరిస్థితిని సమీక్షించారు.

# అనుమతులు లేకుండా తెల్లాపూర్ డివిజన్ లో అక్రమ నిర్మాణాలు

## -పట్టించుకోని బల్దియా అధికారులు

**ప్రజా జ్యోతి:** రామచంద్రాపురం:రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ డివిజన్ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. శేరిలింగంపల్లి జోన్ తెల్లాపూర్ డివిజన్ కొల్లూరులోని సర్వే నెంబర్ 125 లో ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్మాణాలను కొందరు వ్యక్తులు చేపట్టారు. వెయ్యి గజాల్లో రేకుల షెడ్డు ఏర్పాటు పనులు జరుగుతున్న జిహెచ్ఎంసి అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఎలాంటి అనుమతులు తీసుకోకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. మామూళ్ల మత్తులో అధికారులు అక్రమ నిర్మాణాలను చూసీచూడనట్లుగా వదిలేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరులోని సర్వేనెంబర్ 125 సర్వేకు భూమిపై కేసు కోర్టులో ఉందని, దీంతో అందులో ప్రస్తుతం ఉన్న ప్లాట్లు మొత్తం ప్రొహిబిటేడ్ లో ఉన్నాయని గ్రామస్తుడు సంపత్ రెడ్డి తెలిపాడు. అయినా నిబంధనలకు విరుద్ధంగా ఓ ప్రైవేట్ వ్యక్తి సుమారు వెయ్యి గజాల స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాట్ నెంబర్ మార్చి నిర్మిస్తున్నాడని, ఈ విషయంపై ఎన్నిసార్లు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు. కోర్టు వివాదంలో ఉన్న భూముల్లో కూడా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని, ఈ విషయంలో అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.



## సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ కార్మికుల సమ్మె



**అందోలు, మార్చి 26, (ప్రజా జ్యోతి):** విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ సమ్మె చేపట్టారు. ఆర్టిజన్ కార్మికులకు ప్రభుత్వం నిబంధన ప్రకారం ఏపీఎస్సిబి రూల్స్ వర్తింపజేయాలని, సమాన పనికి సమాన వేతనం అందజేయాలని. ఆర్టిజన్ కార్మికులను విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని వారు డిమాండ్ చేశారు. మీటర్ రీడింగ్ వర్కర్లను, పోల్ టు పోల్ వర్కర్లను ఎఫ్ ఓ సి వర్కర్లను కూడా విద్యుత్ సంస్థలో విలీనం చేసుకోవాలని జిల్లా జేఏసీ కన్వీనర్ దుర్గ్యా నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కరెంట్ కార్మికుల న్యాయపరమైన డిమాండ్ లను నెరవేర్చేందుకు వెనుకడవద్దాన్ని అన్నారు. కార్మికులు 24 గంటలు కుటుంబాలకు దూరంగా ఉంటూ సుదూర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా లో అంతరాయం రాకుండా నిర్విరామంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రజిత, జోగినాథ్, రాజేందర్, సాయిలు, పవన్, నారాయణ, మల్లేశం, సుధీర్, హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 26:** జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశంలో జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. జిల్లాలో అక్రమంగా ఇసుక రవాణాచేస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గురువారం మెదక్ కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లా స్థాయి శాండ్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు తాసిల్దార్లు , మైనింగ్ ,ఇరిగేషన్, పంచాయతీ హౌసింగ్ అధికారులతో కలిసి తో కలిసి పాల్గొని మాట్లాడారు. జిల్లాలొ ఏప్రిల్ 1 నుండి 100% ఇసుక సరఫరా "మన ఇసుక వాహనం" ద్వారా ఆన్లైన్ విధానంలోనే నిర్వహించాలని స్పష్టం చేశారు. ఇసుక రవాణా పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరగాలని అధికారులను ఆదేశించారు.ఇసుక అక్రమంగా ఇసుక రవాణా చేసే వాహనాలు పట్టుబడితే బైండోవర్ కేసులు నమోదు చేసి జరిమానా విధించాలని ఆదేశించారు. ప్రతి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో ఇసుక అందించేందుకు ఆన్లైన్లో నమోదు చేయించాలన్నారు.పోలీస్, రెవెన్యూ, మైనింగ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఒక మొబైల్ టీం ఏర్పాటు చేసి అక్రమంగా ఇసుక రవాణాను అడ్డుకోవాల న్నారు. తహసీల్దార్లు వారానికి కనీసం రెండు రీచ్లను సందర్శించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యతో పాటు లైఫ్ స్కిల్స్ ముఖ్యమే

**-పాఠశాల ఎంపికే కీలకం-ఆంథోనీస్ విద్యాసంస్థల చైర్మన్ అంతోనీ రెడ్డి**



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :** నేటి పోటీ ప్రపంచంలో బాలల బంగారు భవిష్యత్తుకు పాఠశాలల ఎంపిక కీలకంగా మారిందని ఆంథోనీస్ విద్యాసంస్థల చైర్మన్ ఆంథోనీ రెడ్డి అన్నారు. కొండాపూర్ మండలం మల్కాపూర్ చింతల్ సెయింట్ జేవియర్ పాఠశాల వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు రాష్ట్ర పాఠశాల విద్యా కమిషనర్ రవికాంతారావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవం ఆరంబ్ 2026 కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యను వ్యాపారంగా భావించి పాఠశాలలను నెలకొల్పి మోసం చేసే వారితో జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు లైఫ్ స్కిల్స్ అందించాల్సిన ఆవశ్యకతను వివరించారు. విద్యతో మానసిక వికాసం, ఆటలతో శారీరక వికాసం వృద్ధి చెందుతుందని తెలిపారు. దీనికనుగుణంగా సెయింట్ ఆంథోనీస్, సెయింట్ జేవియర్ విద్యాసంస్థలలో పరిపూర్ణమైన వ్యక్తిత్వాన్ని నిర్మింప చేస్తున్నా మన్నారు. తమ పాఠశాల విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించేలా స్పార్క్స్, వులిప్స్ సంస్థల సహకారంతో డిజిటల్ బోధనను అందిస్తున్నామని తెలిపారు. గ్లోబలైజేషన్ లో భాగంగా తమ విద్యార్థులు ఇంగ్లీష్ పై పూర్తి పట్టు సాధించేందుకు స్పార్క్ స్పోకెన్ ఇంగ్లీష్ విధానంను అమలు చేస్తున్నామన్నారు. క్రీడల్లో సైతం రాణించేందుకు క్రీడా సంస్థల సహకారంతో తమ పాఠశాలల్లో ప్రత్యేక క్రీడా జట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు తమపై తమకు నమ్మకం కలిగించేలా పెద్దవారు ప్రోత్సహిస్తే లక్ష్యసాధనకు సునాయాసంగా చేరుకోగలుగుతారని సూచించారు. పాఠశాల విద్య శాఖ కమిషనర్ రవికాంతరావు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను పిల్లలపై రుద్ద వద్దని సూచించారు. పిల్లలు కేవలం ఇంజనీరింగ్, వైద్య వృత్తిలోనే స్థిరపడాలని కోరుకోవద్దని అన్నారు. విద్యార్థుల ఇష్టం మేరకే సంబంధిత రంగాలలో ఉన్నత స్థానంలో స్థిరపడేందుకు తోడ్పాటు అందించాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ మర్రెడ్డి మాట్లాడుతూ పాఠశాల ప్రారంభించిన మూడేళ్లలోనే సెయింట్ జావిర్ పాఠశాల సంగారెడ్డి కొండాపూర్ ప్రాంత ప్రజల మన్ననలను పొందుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారని తెలియజేశారు. అనంతరం ఎల్కేజీ యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ అనూష, ఉపాధ్యాయులు స్వాతి, చంద్రకళ, వీణ, శ్వేత, మాజీదా తదితరులు పాల్గొన్నారు.



**ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు :** వార్షికోత్సవం ఆరంభ 2026 సందర్భంగా సెయింట్ జేవియర్ పాఠశాల విద్యార్థుల ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, పర్యావరణ పరిరక్షణలో అడవులు జంతువుల పాత్ర, తెలంగాణ సాంప్రదాయ బోనాల నృత్య రూపకాలు వీక్షకులను ఆలోచింపచేసాయి. సీతారామరాజు నృత్యరూపకం స్వాతంత్ర సమరంలో తెలుగువారి పాత్రను గుర్తు చేసింది. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ చేశారు.

# ఐదేళ్లలో గ్రామాన్ని నందనవనంగా మారుస్తా

**-గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి-గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్**



**కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 26 :** ఐదేళ్ల కాలంలో గ్రామాన్ని నందనవనంగా మారుస్తానని గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ అన్నారు గురువారం మండలంలోని పోతంశెట్టిప ల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోతంశెట్టిపల్లి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు. మంజూరు కి సహకరించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుకు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం రవాణా ఇబ్బందులు తొలగించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుంటూ ఎక్కడ నాణ్యత విషయంలో రాజీ పడకుండా రోడ్డు పనులను త్వరగా పూర్తి చేస్తామన్నారు . గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దయాకర్ గౌడ్ ఉపసర్పంచ్ దుర్గాప్రసాద్ (నాని), పంచాయతీ సెక్రటరీ అరుంధతి ,వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు నవీన్ ,మల్లేశం, నాగరాజు, రాజా గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# చీకటి సామ్రాజ్యం ఇసుక రవాణాకు రాజమార్గం

**- జాతీయ రహదారిపై 'ఇసుకాసురుల' స్వైరవిహారం- నెంబరు ప్లేట్లు మాయం.. అక్రమార్కుల వైనం**





నర్సాపూర్/కౌడిపల్లి (ప్రజాజ్యోతి)ః

వారు పగలు కనిపిస్తే సామాన్యులే.. కానీ చీకటి పడితే చాలు 'ఇసుకాసురులు'గా మారిపోతారు. నర్సాపూర్ ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. జిల్లా స్థాయి అధికారులు అక్రమాలను అరికట్టేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్తున్నా, క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. ఇదే అదునుగా అక్రమార్కులు తమదైన శైలిలో యదేచ్ఛగా దందాను సాగిస్తున్నారు. **నెంబరు ప్లేట్ కనుమరుగుః**అక్రమార్కుల తెలివితేటలు చూసి స్థానికులు విస్తుపోతున్నారు. అధికారులకు, నిఘా కెమెరాలకు దొరకకుండా ఉండేందుకు వాహనాల నెంబరు ప్లేట్లను కనిపించకుండా జాగ్రత్త పడుతున్నారు. గురువారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో నర్సాపూర్ ప్రాంతం నుంచి కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట్ గ్రామానికి జాతీయ రహదారిపై ఇసుక వాహనాలు తరలిపోయాయి. రాత్రి వేళల్లో తనిఖీలు ఉండవనే ధీమాతో, అడ్డూఅదుపూ లేకుండా ఈ వ్యవహారం సాగుతోంది. **పగలు ప్రశాంతం.. రాత్రి 'ప్రతాపం**ఃపగటిపూట అంతా ప్రశాంతంగా ఉన్నట్లు కనిపిస్తున్నా, సూర్యాస్తమయం కాగానే ఇసుక మాఫియా ప్రతాపం మొదలవుతోంది. సహజ వనరులను దోచుకుంటూ, కృత్రిమంగా కొరత సృష్టించి వేల రూపాయలకు అమ్ముకుంటూ ఇసుకసురులు తమ జేబులు నింపుకుంటున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ, పర్యావరణాన్ని పాతాళానికి తొక్కుతున్నారు. **నిఘా ఎక్కడ.. పెట్రోలింగ్ ఏదిః**అధికారుల కళ్లుగప్పి ఇంత భారీ ఎత్తున ఇసుక తరలుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. "రాత్రి వేళల్లో అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి. కేవలం పగటిపూట తనిఖీలతో సరిపెడితే అక్రమార్కులకు అది పండగే అవుతుంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ ఖజానాకు కోలుకోలేని దెబ్బ తగులుతుందని పర్యావరణ ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తూ, అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని కోరుతున్నారు.

# యుగా యుగాలు మారిన చెరగని రాజ్యం "రామరాజ్యం"

**-నేడు సీతారాముల కళ్యాణం**



**నెల్లికుదురు, మార్చి26,(ప్రజా జ్యోతి):** నేడు సీతారాముల కళ్యాణం పురస్కరించుకొని రామరా జ్యం అంటే ఓ రాజ్యంలోప్రజల కష్టాలు, సుఖాలు పాలుపంచు కుంటూ రాజ్యాన్ని కంటికి రెప్పలా కాపాడిన వాడే రాజు అలాంటి వారిలో "శ్రీ రాముడు"యుగయుగాలకు యుగపురుషుడు తండ్రి మాట జవాదాటానివాడు, అశ్రీరాముడే నేటికి ఎన్ని యుగాలు మారిన పితృవాక్య పరిపాలన దక్షకుడుగా ముమ్మాటికీ ఆ శ్రీరామచంద్రుడే అనడంలో అతియోశక్తి కాదనడంలో సందేహంలేదు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా "ప్రజా జ్యోతి"పాఠకులకు అందిస్తున్న రాముడు తన తమ్ముడైన భరతుడికి భోధి స్తూన్న పాలనా కథనం ఇలా.. రాచరికమైనా ప్రజాస్వామ్య మైనా పాలకులు కొన్ని ప్రత్యేక లక్షణాలు కలిగి ఉండాలి. కొన్ని నియమనిబంధ నలను తప్పనిసరిగా పాటించాలి ధర్మపరి పాలన చేయాలి. ప్రజా ప్రయోగ పనులు చేపట్టాలి అప్పుడే ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారు దేశమైనా రాష్ట్రమైనా సుభిక్షంగా ఉంటాయి. శ్రీరాముడు వనవాసానికి వెళ్లిన విషయం తెలుసుకు న్న భరతుడు అన్నను తిరిగి అయోధ్యకు తీసుకెళ్లి పరిపాలనచేయ మని ప్రార్థించేందుకు సప రివారంగా అరణ్యానికి వెళ్తారు అప్పుడు శ్రీరాము డు కుశల ప్రశ్నల రూపంలో భరతుడికి అనేక రాజనీతి విషయాలను బోధిస్తారు చేయవలసినవి చేయకూ డనివి ఏమిటో చెప్తాడు విశ్వామిత్రుడు సమర్ధుడు రాజనీతి శాస్త్రంలో ఆరితే రిన వాడు ప్రలోభాలకు లొంగనివాడు పాలకుడి మనసు తెలిసిన వారిని మంత్రులుగా నియమించు కోవాలని సూచిస్తాడు, రాముడు ఇంకేం చెప్తాడంటే రాజు సదా అప్రమత్తంగా ఉంటూ కర్తవ్యలా గురించి ఆలోచించాలి పాలనకు సంబంధించిన నిర్ణయా లను తాను ఒక్కడే తీసుకో కూడదు కొంతమంది ముఖ్యులతో చర్చించాలి. పాలనకు సంబంధించిన అలాంటి కీలక సమాచారం ఏది బయటకి పోక్కకూడ దు తక్కువ సాధన సంప త్తితో ఎక్కువ ఫలితాలు ఇచ్చే పనులను ఆలస్యం చేయకుండా ఆరంభించాలి. చేసేందుకు నిశ్చయించిన పనుల గురించి పాలకుడు గాని మంత్రులుగాని ప్రక టించక ముందే దాని గురించి ఇతరులకు తెలియజేయకుండాజాగ్రత్త పడాలి.ఏ పనివిషయం లోనైనా అనేకమంది మూర్ఖులతో చర్చించడం కన్నా అన్ని విషయాలు తెలిసిన ఒక నిపుణులతో చర్చిస్తే మేలు.వ్యక్తుల నైపుణ్యాలు సామర్థ్యాలను బట్టి ఉన్నత మధ్య కిందిస్థాయి ఉద్యోగాలకు ఎంపిక చేయాలి త్రికరణ శుద్ధి గలవారు ఉత్తములై వ్యక్తులను ప్రధాన శాఖ లకు మంత్రులుగా నియ మించాలి ప్రజలను బాధ పెట్టేలా అన్యాయంగా సుంకాలు విధించకూడదు. నేరం చేయని వారికి శిక్షలు విధించిన నేరస్థుని వదిలిపె ట్టిన ప్రజలు ఆ ప్రభువును తిరస్కరిస్తారు. శత్రువుల ను నిలువరింపగల సమ ర్థుడు వ్యూహాలు రచించ డంలో నేర్పరి విపత్కర పరిస్థితుల్లో ధైర్యంగా ఉండే వ్యక్తిని సేనాధిప తిగా నియమించాలి. ఉద్యోగులకు జీతభ త్యాలను సంతృప్తికరం గాను సకాలంలో చెల్లిం చాలి రాజ్య రక్షణ సుపరి పాలన కోసం అధికారుల నుంచి మంత్రుల వరకు ఎవరైనా ప్రాణాలు వద్దేం దుకైన సిద్ధంగా ఉండాలి. ఇతరుల బావ భావాలను గ్రహించగలవారు కార్యకర్త లసమయస్ఫూర్తి యుక్త యుక్త విచక్షణ గలవారు ప్రభువు సందేశాలను యధాతథంగా అవత లివారికి తెలుపగల వారిని విదేశాల్లో దూతలుగా నియమించాలి గూడచా రుల ద్వారా ఎప్పటిక ప్పుడు దేశకాల పరిస్థి తులను తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవా లి ప్రజల సుఖసంతోషాలే తమ పరమ వాదిగా పాల కులు భావించాలి. సమాజా నికి అపకారం కలిగించే వారి నేరాలకు తగిన శిక్షలు విధించాలి. ఇలాంటి పాలనలోనే దేశం సుభి క్షంగా ఉంటుందని సోదరు డికి వివరిస్తాడు శ్రీరాముడు మాటలు నేటి పాలకులకు ఇవి మంచి పాఠాలే కదా.

# పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం**



**కొల్చారం (ప్రజాజ్యోతి) మార్చి 26:**

నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో దోహదపడుతుందని మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం అన్నారు. గురువారం తుక్కాపూర్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ఆయిలి స్వాతికి మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం చేతుల మీదుగా అందించారు. మంజూరు కు సహకరించిన నర్సాపూర్ ఇంచార్జ్ రాజి రెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసినిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి రాములు ,కాంగ్రెస్ పార్టీ ఐదవ వార్డ్ మెంబర్ నవీన్ కుమార్ , సీనియర్ నాయకులు మల్లయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సురేష్ , శ్రీనివాస్, బిక్షపతి అరవింద్ ,విటల్ ,మాజీ వార్డు సభ్యులు మంగలి యాదగిరి తదితరులు ఉన్నారు.

# సీజ్ చేసిన ఇసుకను ఇందిరమ్మ ఇండ్లకు వినియోగం



**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 26ః**

తూప్రాన్ తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌడిగూడెం గ్రామంలో సీజ్ చేసిన ఇసుక కుప్పలను ప్రజా ప్రయోజనాలకు వినియోగించే దిశగా కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ ఇసుకను ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉపయోగించేందుకు గ్రామ పెద్దల సమక్షంలో,గ్రామ సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శివారికి అధికారికంగా అప్పగించారు. అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటూనే, ప్రజలకు ఉపయోగపడే విధంగా వనరులను వినియోగించడం అభినందనీయమని స్థానికులు అన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల జిల్లా స్థాయి ఎంపికలు

**జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డా. ఓలేటి జ్యోతి**

**మహబూబాబాద్, మార్చి.26లిప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధిః**జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల తో, 2026-27 సంవత్సరానికి గాను 4వ తరగతి బాల, బాలికలకు స్పోర్ట్స్ స్కూల్ నందు ప్రవేశం కొరకు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించబడునని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డా. ఓలేటి జ్యోతి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలోని 18 మండలాల మండల స్థాయిలో సెలెక్ట్ అయిన బాల, బాలికలకు మార్చి 31వ తేదీన ఉదయం 8.00 గంటల కి చీ= స్టేడియం నందు జిల్లాఎంపిక పోటీలు జరుగునని అన్నారు. బాల బాలికలకు ఎత్తు, బరువు, 800 మీటర్ల పరుగు, 6 ఇ 10 మీటర్ల షటిల్ రన్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ వంటి తొమ్మిది రకముల పోటీలు నిర్వహించబడునని ఆమె తెలిపారు ఇందులో అర్హత సాధించిన బాలికలు 10 మంది, బాలురు 10 మందిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో జరిగే ఎంపికలకు పంపించడం జరుగుతుందన్నారు.జిల్లాస్థాయి ఎంపికలకు హాజరగు బాల, బాలికలు తమ వెంట జనన ధ్రువీకరణ పత్రము, కుల ధ్రువీకరణ పత్రం, వయస్సు మరియు స్టడీ ధ్రువీకరణ పత్రము, ప్రోగ్రెస్ రిపోర్ట్, ఆధార్ కార్డు మరియు 5 పాస్పోర్ట్ సైజ్